క్లుప్తంగా

డోర్నకల్ మున్సిపల్ కమిషనర్‌గా నరేష్‌రెడ్డి



డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ కమిషనర్‌గా నియమితులైన నరేష్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి జిల్లా భువనగిరి మున్సిపల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న నరేష్‌రెడ్డి డోర్నకల్ మున్సిపల్ కమిషనర్‌గా నియమితులై విధుల్లో చేరారు. ఇక్కడ విధులు నిర్వహించిన మున్వర్ అలీ సూర్యాపేట జిల్లా హాలియాకు బదిలీ అయ్యారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌కి చెందిన బోళ్ల అభిలాష్ అనే విద్యార్థి, ఈనెల 17నుంచి 19వరకు సూర్యాపేట జిల్లా కోదాడలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రూపారాణి, పీఈటీ కొమ్ము రాజేందర్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

డీఎస్పీగా సురేష్ బాధ్యతలు

తొర్రూరు: తొర్రూరు డీఎస్పీగా వి.సురేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

సీఐగా రవికుమార్..

బయ్యారం: గార్ల–బయ్యారం సీఐగా బి.రవికుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో రవికుమార్ ఇంటలిజెన్స్ సీఐగా పనిచేస్తూ బదిలీపై గార్ల–బయ్యారం సీఐగా వచ్చారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



మరిపెడ రూరల్: రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని గుండెపుడి ఎంపీటీసీ సభ్యురాలు పులుసు రంజితచిరంజీవి అన్నారు. మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో రూ.15లక్షల నిధులతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎంపీటీసీ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకన్న, నాయకులు గడ్డం దామోదర్‌రెడ్డి, సూరబోయిన ఉప్పలయ్య, గడ్డం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలు



పనిచేయని బోరు మోటారు

డోర్నకల్: న్యూనెహ్రూ స్ట్రీట్ వాసులు రెండు నెలలుగా తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో రైల్వేట్రాక్‌కు అవతల వైపు ఉన్న కాలనీలకు భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో న్యూనెహ్రూస్ట్రీట్‌లో బోరు బావికి విద్యుత్ మోటార్ ఏర్పాటు చేసి ఇంటింటికీ తాగునీటిని సరఫరా చేస్తున్నారు. సుమారు రెండు నెలల క్రితం బోరు మోటారు మరమ్మతులకు గురి కావడంతో ఇంటింటికీ నీటి సరఫరా నిలవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ సిబ్బంది రెండుసార్లు బోరు మోటారుకు మరమ్మతులు చేసినా ఫలితం లేకపోవడంతో స్థానికులు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోరుకు మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని మున్సిపాలిటీ సిబ్బందిని కోరుతున్నా వారు పట్టించుకోవడం లేదని స్థానికుడు గాజుల వేణుగోపాల్ తెలిపాడు. అధికారులు స్పందించి మోటారుకు మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రింటర్ అందజేత



దంతాలపల్లి: మండలకేంద్రంలో గల జిల్లాపరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలకు 1993–94 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు అన్నావజ్జుల ప్రసాద్‌శర్మ, తాటికొండ ప్రవీణ్ శుక్రవారం రూ.25వేల విలువ గల ప్రింటర్‌ను బహూకరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము చదివిన పాఠశాలకు గుర్తుగా ప్రింటర్ బహూకరణ చేసినట్లు తెలిపారు. అనంతరం హెచ్‌ఎం వేణు మాధవరెడ్డి, ఉపాధ్యాయ బృందం వారికి సన్మానం చేశారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, కార్మికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేసి రహదారులపై రాస్తారోకో నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో కార్మికలోకానికి, రైతులకు తీవ్ర అన్యాయం చేస్తూ కార్పొరేట్‌కు రంగానికి ఊడిగం చేస్తుందన్నారు. మోదీ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాటాలు చేయాలన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: స్కూల్ బంద్ చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



మరిపెడ: రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలు, ఆశలు



డోర్నకల్: ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్, వామపక్ష నాయకులు



గార్ల: నెహ్రూసెంటర్‌లో మానవహారంలో నాయకులు..



మహబూబాబాద్ రూరల్: వేమునూరు ఎంపీయూపీఎస్ పాఠశాలలో..



బయ్యారంలో మానవహారం..



గూడూరు: ధర్నా నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో..



తొర్రూరు డివిజన్ కేంద్రంలో..



కురవి: ర్యాలీ చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు



పెద్దవంగరలో..



దంతాలపల్లిలో..



నర్సింహులపేటలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద..

దాడులు చేయడం సరికాదు



కేసముద్రం: రంగారెడ్డి జిల్లాలోని శంకర్‌పల్లిలో పలువురు మతోన్మాద గుండాలు చర్చి తలుపులను పగులగొట్టి, ప్రార్థనలు చేస్తున్న వారిపై దాడులు చేయడం ఏమాత్రం సరికాదని జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆగాపే ఫుల్ గాస్పల్ చర్చిలో జరిగిన పాస్టర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమన్నారు. దాడులకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పాస్టర్స్ అధ్యక్షుడు అప్పాల పేతురు, సారంగపాణి, కాశీనాథ్, ప్రభుజీవన్, పాల్, వెంకట్ ఖన్నా, మంద ప్రవీణ్, శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

తొర్రూరు: ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరచారి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో జిల్లా మొదటి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్జీటీ, ఎస్‌ఏల మధ్య ఉన్న వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి, పాఠశాల్లో స్కావెంజర్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు యాకూబ్ రెడ్డి, చంద్రప్రకాష్, గుంటుక యాకయ్య, శ్రీనివాస్, చంద్రమౌళి, రమేష్, హరికృష్ణచారి, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'సఖి'తో సాంత్వన

చెన్నారావుపేట : గృహహింస, వరకట్న వేధింపులు, తదితర సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సఖి కేంద్రాలతో సాంత్వన లభిస్తుందని కౌన్సిలర్లు సుధ, నిర్మల తెలిపారు. మండలంలోని కోనాపురం, ఎల్లాయగూడెం గ్రామాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సఖి కేంద్రంలో అందుతున్న సేవలపై మహిళలకు అవగాహన కల్పించారు.

అక్రమ అరెస్టులను ఖండించండి



నిరసన తెలుపుతున్న నాయకులు

నెహ్రూసెంటర్: ఈనెల 14వ తేదీన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అజ్ఞాత దళ నేత అశోక్, వరంగల్ జిల్లా కార్యదర్శి గోవన్న అక్రమ అరెస్టులను ఖండించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బందారు ఐలయ్య, జిల్లా నాయకుడు గుజ్జు దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అరెస్టు చేసిన నాయకులకు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరుపర్చాలన్నారు. రాష్ట్రంలో నియంత పాలన ఉండదని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజాఉద్యమాలపై, ప్రజల కోసం పని చేస్తున్న కార్యకర్తలు, నాయకులపై అణిచివేత చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఖమ్మం, వరంగల్ ఏరియాలో పెద్ద ఎత్తున కూంబింగ్ నిర్వహిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వెంటనే కూంబింగ్ నిలిపివేయాలన్నారు. ప్రజా ఉద్యమాల కోసం పనిచేస్తున్న వారిని వెంటనే కోర్టులో హాజరుపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా కార్యదర్శి భట్టు ఐతన్య, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు తాజ్ పాషా, హలావత్ లింగయ్య, ఎస్‌కె బాబన్న, నందగిరి వెంకటేశ్వర్లు, బాలమల్లు, కట్ల నాగరాజు, సోమన్న, చారి హరీశ్ పాల్గొన్నారు.

జెడ్పీహెచ్‌ఎస్‌కు కంప్యూటర్ల బహూకరణ



కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న మేనేజర్

డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌కు డోర్నకల్ ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఐదు కంప్యూటర్లతోపాటు ఇతర పరికరాలను బహూకరించారు. జెడ్పీహెచ్‌ఎస్‌కు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో రూ.5లక్షల విలువైన కంప్యూటర్లతోపాటు ఆఫీస్ టేబుళ్లు, చైర్లను బహూకరించగా కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ఎస్‌బీఐ మేనేజర్ కుమారస్వామి ప్రారంభించారు.

స్టూడెంట్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు..

జెడ్పీహెచ్‌ఎస్‌లో పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సహకారం అందించేందుకు స్టూడెంట్ వెల్ఫేర్ ఫండ్ (ఎస్‌డబ్ల్యుఎఫ్)ను ఏర్పాటు చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు అప్పిరెడ్డి చైర్మన్‌గా, కార్యదర్శిగా సోమనబోయిన శ్రీనివాస్, కోచైర్మన్‌గా మంజులత, కోశాధికారిగా వసంతరాణి నియమితులయ్యారు. హెచ్‌ఎం బి.నర్సింహరావు రూ.5,000, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రూ.1,000, మంజులత రూ.1,000 విరాళం అందించగా మరో ఉపాధ్యాయురాలు జొన్నకూటి కమల తన తల్లి జ్ఞాపకార్థం రెండు సీలింగ్ ఫ్యాన్లు 8ట్యూబ్‌లైట్లను పాఠశాలకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాంనాయక్, సురేష్‌బాబు, ఫహీం, అమీనా, దమయంతి, కృపాకాంత, భవాని, జహీదాబేగం, ఉపేంద్ర, అచ్చమ్మ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న చంద్రశేఖర్

నర్సింహులపేట: మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలని నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని పడమటిగూడెం గ్రామంలో శుక్రవారం నాబార్డు సహకారంతో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మహిళలకు జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో మహిళలు నైపుణ్యతతో చేసే పనుల ద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా మెరుగుపడి, జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. గ్రామంలోని 30మంది మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వాలని ఎస్‌బీఐ మేనేజర్‌ను కోరారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ దిలీప్‌కుమార్, పశువైద్యాధికారి వినోద్‌కుమార్, సాయి స్వచ్ఛంద సేవా సంస్థ సీఈఓ వెంకన్న, రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ పర్శయ్య, మహిళలు పాల్గొన్నారు.

చీటింగ్ కేసు నమోదు

నెల్లికుదురు: ప్రేమ పేరుతో ఓ యువతిని మోసం చేసిన వ్యక్తిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై కనుకుల క్రాంతికిరణ్ తెలిపాడు. శుక్రవారం ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని రాజ్యతండా శివారు హేమ్లాతండాకు చెందిన వాంకుడోతు లచ్చిరాం ఓ యువతితో మూడు సంవత్సరాలుగా ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి, శారీరకంగా వాడుకుని ఇప్పుడు పెళ్లికి నిరాకరిస్తున్నట్లు తెలిపాడు. పెళ్లి చేసుకోవాలని కోరితే రూ.30లక్షల కట్నం ఇస్తేనే పెళ్లి చేసుకుంటానని, పెళ్లికి నిరాకరిస్తున్నాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై వివరించాడు. ఈమేరకు వాంకుడోతు లచ్చిరాంపై అత్యాచారం, చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

తప్పనిసరిగా హాజరుకావాలి

మహబూబాబాద్ అర్బన్: ఇంటర్ విద్యార్థులు గత సంవత్సరం మానవతా విలువలు ఎథిక్స్ పరీక్షలకు విద్యార్థులు నేడు పరీక్షలకు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సమ్మెట సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. జిల్లాలో 47మంది గత సంవత్సరం హాజరుకాలేదని, వీరిలో జనరల్ విభాగానికి 27మంది విద్యార్థులు ఒకేషనల్ విభాగానికి 20మంది విద్యార్థులు హాజరుకాలేదన్నారు. నేడు జరగనున్న పరీక్షకు హాజరుకావాలని, జిల్లాలోని 12పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఉదయం 9గంటలకు సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్‌ను కలుసుకొని పరీక్షలు రాయాలన్నారు.

వదంతులను నమ్మొద్దు

నర్సంపేట రూరల్ : చిన్నపిల్లలను కిడ్నాప్ చేస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మొద్దని టౌన్ సీఐ రమణమూర్తి కోరారు. ఆయన మీడియాతో మాట్లాడారు. సర్కిల్ పరిధిలో అలాంటి ఘటనలేవీ జరగలేదని చెప్పారు. వేసవి కాలం సమీపిస్తున్న క్రమంలో దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఇళ్లకు తాళం వేసి వెళ్లాలని తెలిపారు.

స్వయం పరిపాలన దినోత్సవం



చిన్నగూడూరు: ఉపాధ్యాయులతో విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఉషశ్రీ, తేజోన్నత రెడ్డి, ఉపేందర్, ఫెరోజ్ రామ్మోహన్‌రెడ్డి, కిషన్, నవీన్, శ్రీనువాస్, రహీం, మున్నీసా, శ్రీనువాస్, పాల్గొన్నారు.

- దంతాలపల్లి/చిన్నగూడూరు



దంతాలపల్లి: కుమ్మరికుంట్ల పాఠశాలలో..

సంక్షిప్త సమాచారం

కుల గణన తీర్మానంపై హర్షం

కేసముద్రం: అసెంబ్లీలో కులగణనపై తీర్మానం చేయడం హర్షించదగిన విషయమని, ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ కులాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బీసీ సంఘాల మండల కన్వీనర్ కొలిపాక వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

టౌన్ సీఐని కలిసిన నాయకులు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ టౌన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన పెండ్యాల దేవేందర్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి, సీపీఐ నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, మహమూద్, మాలోత్ రవీందర్ పాల్గొన్నారు.

చేతి పంపునకు మరమ్మతులు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం తానచర్ల దళిత కాలనీలో పనిచేయని చేతి పంపును శుక్రవారం పునరుద్ధరించారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేతి పంపునకు రిపేర్ చేయించినట్లు కార్యదర్శి మౌనిక పేర్కొన్నారు.

సంబురాలు

గార్ల: కేంద్ర మాజీ మంత్రి, రేణుకాచౌదరికి రాజ్యసభ సీటు కేటాయించడంపై శుక్రవారం గార్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకుడు గుండా వెంకట్‌రెడ్డి, టీపీసీసీ సభ్యుడు వెంకట్రామయ్య, కృష్ణగౌడ్, వెంకట్‌లాల్ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు, ఇదే గ్రామానికి చెందిన సాసకండ్ల రాధిక, రామచంద్రారెడ్డి దంపతులు తమ కుమార్తె ఐశ్వర్య పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉచితంగా పరీక్ష ప్యాడ్లను, పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రమేష్, నాగమణి, పద్మలత, పార్వతి, జ్యోతి, రామయ్య, సుజాత పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు



కురవి: సార్వత్రిక సమ్మెకు మద్దతుగా శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో భోజన విరామ సమయంలో యూఎస్పీసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్ యాకూబ్, ఎండీ వాహిద్, రాజశేఖర్, దైద వెంకటేశ్వర్లు, శ్రీధర్, వెంకన్న, ప్రభాకర్, సురేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

నేటినుంచి బ్రహ్మోత్సవాలు

డోర్నకల్: స్థానిక బ్యాంక్‌స్ట్రీట్ వేంకటేశ్వరాలయంలో శనివారం నుంచి పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి 17వ బ్రహ్మోత్సవ వేడుకలు ప్రారంభం కానున్నాయి. అభిషేకాలు, ప్రత్యేక పూజలతో ప్రారంభం కానున్న ఉత్సవాలు 22వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా వేంకటేశ్వస్వామి కళ్యాణ వేడుకలు, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

వందశాతం ఫలితాలు సాధించాలి



గార్ల: పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఏరియా ఆస్పత్రి సైక్రియాటిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధిక సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండంలోని హైస్కూళ్లకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు గార్లలో ఆమె మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. విద్యార్థులు పరీక్షలంటే బయపడవద్దని, ప్రణాళిక ప్రకారం సబ్జెక్టులను చదువుకొని పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం శీలంశెట్టి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంలు పద్మ, చంద్రమోహన్, స్లీవ్‌రాజ్, మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.